



రూ.36.43 కోట్లు విడుదల



రైతుల ఖాతాల్లో రైతు భరోసా సొమ్ము

- తొలిరోజు ఉమ్మడి జిల్లాలో 26,912 మందికి లబ్ధి

వికారాబాద్/మేడ్చల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రైతుభరోసా కింద తొలి రోజు ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో 26,912 మంది రైతుల ఖాతాల్లో రూ.36.43 కోట్లు జమ చేసింది.ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. గణతంత్ర దినోత్సవం రోజున రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ముందుగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో లబ్ధిదారులకు వందశాతం పథకాలను అమలు చేయనున్నట్లు శనివారం ప్రకటించింది. ఎంపిక చేసిన గ్రామంలో పథకాల అమలు కోసం నలుగురు మండల స్థాయి అధికారులను నియమించి మార్చి 31వ తేదీ వరకు ఈ పథకాలన్నీ అమల్లోకి తెస్తామని తెలిపింది. ఇందులో భాగంగా ఎంపిక చేసిన ఆయా గ్రామాల్లోని రైతులందరికీ పెట్టుబడి సాయం(రైతు భరోసా) కింద తొలివిడత నిధులు విడుదల చేసి వారి ఖాతాల్లో నేరుగా జమ చేసింది. ఎకరానికి రూ. 12వేల వ్యవసాయ పెట్టుబడి సాయం అందిస్తున్న ప్రభుత్వం తొలివిడత ఎకరానికి రూ. 6వేల చొప్పున సోమవారం విడుదల నిధులు చేసింది. రంగారెడ్డి జిల్లాలో 15,597 మంది రైతులకు రూ.20.32 కోట్లు, వికారాబాద్ జిల్లాలో 8,609 మంది రైతులకు రూ.11.18 కోట్లు, మేడ్చల్ జిల్లాలో 2,706 మంది రైతులకు రూ.4.93 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేసింది. దశలవారీగా మిగతా రైతులకు కూడా రైతు భరోసా అందిస్తామని అధికారులు తెలిపారు. అదే విధంగా కొత్త పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతుభరోసా కోసం ఈనెల 28వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జిల్లా	రైతులు	రైతుభరోసా (రూ.కోట్లలో)
రంగారెడ్డి	15,597	20.32
వికారాబాద్	8,609	11.18
మేడ్చల్	2,706	4.93

అధ్యాపకుల కొరత ఎదుర్కొంటున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు త్వరలో కొత్త లెక్చరర్లు రాబోతున్నారు. ఖాళీల భర్తీకి ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. నియామక పరీక్ష నిర్వహించిన టీజీపీఎస్సీ ఇటీవల ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటించిన విషయం తెలిసిందే. 21న ప్రారంభమైన సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ 31వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే ఎంపికైన అభ్యర్థులకు ఫిబ్రవరిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు ఇంటర్ విద్యాశాఖ ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. కాగా, జిల్లాలోని 13 కళాశాలల్లో 56 జేఎల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.



అధ్యాపకులు వచ్చేస్తున్నారు!

జిల్లాలో ఖాళీగా 56 జేఎల్ పోస్టులు

- ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టిన ప్రభుత్వం
- కొనసాగుతున్న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన
- ఫిబ్రవరిలో సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత

జూనియర్ కళాశాలల్లో తీరనున్న లెక్చరర్ల కొరత

వికారాబాద్, జనవరి 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో మొత్తం 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో 9 కళాశాలలు పాతవి, 4 కొత్తవి ఉన్నాయి. వికారాబాద్, నవాబ్‌పేట్, దోమ, మర్పల్లి, మోమిన్‌పేట్, తాండూరు, పెద్దేముల్, పరిగి, కొడంగల్‌ల్లో ఇది వరకే కళాశాలలు ఉండగా, ఇటీవల బషీరాబాద్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, బషీరాబాద్‌లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లాలో 9 మంది ప్రిన్సిపాళ్లు పనిచేస్తున్నారు. 103 మంది జూనియర్ లెక్చరర్ల(జనరల్)కు 68 మంది, ఒకరు ఎంటీఎస్ అధ్యాపకుడు పనిచేస్తున్నారు. ఉర్దూ మీడియంలో 25 జూనియర్ లెక్చరర్ పోస్టులకు అన్ని పోస్టులూ ఖాళీగానే ఉన్నాయి. ఒకేషనల్ జూనియర్ లెక్చరర్ పోస్టులు 13 ఉండగా, వాటిలో

మిగతా 8వ పేజీలో...

మంజూరు చేయని పలు పోస్టులు

కొత్త కళాశాలల ఏర్పాటుకు అనుమతించిన ప్రభుత్వం పూర్తి స్థాయిలో పోస్టులు మంజూరు చేయలేదు. ఫలితంగా ఆ కళాశాలల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. కొత్తగా ఏర్పాటైన నాలుగు కళాశాలల్లో హకీంపేట కళాశాలకు మినహా మిగిలిన మూడు కళాశాలలకూ అవసరమైన పోస్టులు ప్రభుత్వం మంజూరు చేస్తేనే ఈ కళాశాలల నిర్వహణ సాఫీగా సాగనుంది. పూర్తి స్థాయిలో అధ్యాపకులు ఉంటేనే విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరేందుకు ముందుకు రానున్నారు.



మాట్లాడుతున్న లింగ్యానాయక్

పకడ్బందీగా ప్రాక్టికల్ పరీక్షలు

- వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వృత్తి విద్య మొదటి సంవత్సరంలో 797 మంది, రెండో సంవత్సరంలో 1,336 మంది, అలాగే జనరల్ ఇంటర్ రెండవ సంవత్సరంలో 3,782 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదన్నారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బందిని నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదే విధంగా ఫర్నిచర్, తాగునీరు, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను సకాలంలో నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. సమావేశంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారి శంకర్ నాయక్, డీఈసీ నరసింహారెడ్డి ప్రిన్సిపాల్ సురేశ్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, విద్యుత్, ఆర్టీసీ, పోస్టల్‌కు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోరిక తీర్చుకొని ఆపై హత్య 7

డబ్బులు అడగడంతో ఘాతుకం..

వీడిన మహిళ మర్డర్ మిస్టరీ

ఛేదించిన మేడ్చల్ పోలీసులు

ప్రత్యేక అధికారుల బాధ్యతల స్వీకరణ

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీంతో ప్రత్యేకాధికారులు ఆయా మున్సిపాలిటీల్లో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బల్దియాల సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు ప్రత్యేకాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కాగా, మున్సిపాల్టీల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం లేదని అధికారులు భావిస్తున్నారు. 11 నెలలుగా పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఫిబ్రవరి నెలాఖరులో పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఆ ఎన్నికల తర్వాత మున్సిపల్ ఎన్నికలకు మరో 6 నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

వికారాబాద్/పరిగి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలకు అదనపు కలెక్టర్ సుధీర్‌ను ప్రత్యేకాధికారిగా నియమించిన విషయం తెలిసిందే. కాగా, తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ మునిసిపాలిటీల ప్రత్యేకాధికారిగా ఆయన



కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రత్యేక అధికారి సుధీర్

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పరిగి మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం కమిషనర్ వెంకటయ్య, సిబ్బందితో మావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని సూచించారు. శానిటేషన్, వీధిదీపాలు, మంచినీటి సరఫరా, రెవెన్యూ విభాగంలో ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు.



గుండ్లపోచంపల్లి ప్రత్యేకాధికారి రఘుప్రసాద్‌ను సన్మానిస్తున్న నేతలు

ఎట్టకేలకు దక్కిన ‘గౌరవం’

- ఎన్యుమరేటర్ల ఖాతాల్లోకి గౌరవ వేతనం
- సర్వే నిర్వహించిన రెండు నెలలకు విడుదల

వికారాబాద్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలు నమోదు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించిన ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఎట్టకేలకు గౌరవ వేతనం అందింది. గతేడాది నవంబరు 6 నుంచి 30వ తేదీ వరకు సర్వే ప్రక్రియ కొనసాగిన విషయం తెలిసిందే. జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించేందుకు 2,024 మంది ఎన్యూమరేటర్లను, సర్వే ప్రక్రియను పర్యవేక్షించేందుకు 208 మంది సూపర్‌వైజర్లను నియమించిన విషయం తెలిసిందే. ఎన్యూమరేటర్లుగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బంది వ్యవహరించగా, సూపర్‌వైజర్లుగా ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, ఆ హోదా కలిగిన వారు వ్యవహరించారు. ప్రభుత్వం చెల్లిస్తామన్న గౌరవ వేతనం కోసం పలుమార్లు ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు ఉన్నతాధికారులను కలిసి విన్నవించారు. ఎట్టకేలకు సోమవారం ఎన్యూమరేటర్లకు రూ.10 వేలు, సూపర్‌వైజర్లకు రూ.12 వేల వంతున వారి ఖాతాల్లో జమ చేశారు.

పెద్ద చెరువుకు ‘రియల్’ గండం

- రాత్రికిరాత్రే భారీగా మట్టి డంపింగ్
- ఇప్పటికే 10 ఎకరాల స్థలం స్వాహా!
- ఆందోళనలో చుట్టుపక్కల గ్రామాల రైతులు
- పంట పొలాలు మునిగే అవకాశం
- మేడ్చల్ చెరువు పరిస్థితిపై కథనం

గుట్టుచప్పుడు కాకుండా పూడ్చివేత



సుతారిగూడ సమీపంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో వేసిన రోడ్డు

మేడ్చల్ టౌన్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ఓ వైపు చెరువులను కాపాడటానికి హైడ్రా కొరడా ఝుళిపిస్తుండగా మరో వైపు పలువురు రియల్టర్లు రాత్రికి.. రాత్రే చెరువులను పూడ్చి చదును చేసే పనిలో పడ్డారు. కొన్నేళ్లుగా మేడ్చల్ పెద్ద చెరువు పరిసరాలు కబ్జాకోరుల కారణంగా కుచించుకు పోతోంది. ఈ విషయం సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తెలిసినా వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా చెరువు శిఖం భారీగా కాబ్జాకు గురవుతోంది. ఇటీవల పెద్ద చెరువు నీటిని ఖాళీ చేయడానికి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చెరువు కట్ట తూములను గుట్టు చప్పుడు కాకుండా ఎత్తేసిన విషయం ‘ఆంధ్రజ్యోతి’ వెలుగులోకి తీసుకొచ్చిన విషయం విధితమే. ఈ వ్యవహారం తేలక ముందే చెరువు పూడ్చి వేతల వ్యవహారం బయటకు వచ్చింది.

రెండు మున్సిపాలిటీల మధ్య

పెద్ద చెరువు పరిధిలో ప్రైవేటు వ్యక్తులకు చెందిన పట్టా స్థలం (ఎఫ్‌టీఎల్)తో పాటు ప్రభుత్వ శిఖం దాదాపు మూడు వందల ఎకరాల వరకు ఉంది. ప్రస్తుతం చెరువు చుట్టు ఉన్న ఎఫ్‌టీఎల్ స్థలాల భూయజమానులు తమ స్థలంలోకి చెరువు నీరు రాకుండా మట్టి పోసి పూడ్చే పనిలో పడ్డారు. చెరువు ఒక పక్క మేడ్చల్ మున్సిపాలిటీ మరోపక్క గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి ఉండటంతో స్థానిక సంబంధిత మున్సిపల్ అధికారుల చెరువు పరిసరాల్లో జరుగుతున్న కబ్జాలు, అక్రమ కట్టడాల గురించి పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ సుతారి గూడ గ్రామ శివార్ల వైపు ఉన్న పద్మశ్రీ ఎన్‌క్లైవ్‌కు చెందిన వెంచర్ వెనుక భాగాన ఉన్న ఎఫ్‌టీఎల్ స్థలంలో వారం రోజులుగా పెద్ద మొత్తంలో మట్టి పోసి చెరువును పూడ్చే పని

మిగతా 8వ పేజీలో...

పంటలు నీటమునిగే ప్రమాదం



చెరువును పూడుస్తుండటంతో సమీపంలోని గౌడవెల్లి, సుతారిగూడ గ్రామల రైతులకు చెందిన పొలాలు నీట మునిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఎఫ్‌టీఎల్ పరిధిలో లేని పొలాల్లోకి వర్షాకాలంలో భారీగా నీరు చేరి పంటలు నీటమునుగుతున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న పూడ్చివేతల కారణంగా పెద్ద మొత్తంలో పంటలు నీట మునిగే ప్రమాదం ఉంది.

-శ్రీశైలం యాదవ్, రైతు

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వారు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. కాగా, మొత్తం 90 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి పాల్గొన్నారు.





ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి , వికారాబాద్ కలెక్టరేట్‌లో..

వికారాబాద్‌లో 110 అర్జీలు

వికారాబాద్: ప్రజావాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ఫిర్యాదులను స్వీకరించారు. కాగా, మొత్తం 110 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

150 పరీక్ష కేంద్రాలు

- ఇంటర్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు
- మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఈ మేరకు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 5 నుంచి ప్రారంభం కానున్న పరీక్షల్లో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మొదటి సంవత్సరంలో 62,829 మంది, ఒకేషనల్ కోర్సులో 1,278 మంది మొత్తం 64,107 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు. ద్వితీయ సంవత్సరంలో జనరల్‌లో 61,286 మంది, ఒకేషనల్ కోర్సులో 1,030 మంది మొత్తం 62,316 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. కాగా, జిల్లాలో మొత్తం 1,26,423



అధికారులతో మాట్లాడుతున్న విజయేందర్‌రెడ్డి

మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకు జిల్లాలో మొత్తం 150 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌వో హరిప్రియ, ఇంటర్మీడియట్ అధికారి కిషన్, ఆయా కళాశాలల ప్రిన్స్‌పాల్స్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రంగారెడ్డి జిల్లా పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

ఎల్బీనగర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 85 కిలోల కేటగిరీలో పురుషుల విభాగానికి చెందిన జట్టును సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో మంగళవారం ఎంపిక చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రవికుమార్, ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 4 నుంచి 7వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నిర్వహించే 71వ సీనియర్ అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆధార్ కార్డుతో జట్టు ఎంపికలో పాల్గొనాలన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నర్సింహ



నర్సింహకు నియామకపత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చటాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన నందిగామ నర్సింహకు సోమవారం సంబంధిత నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు చేరవేయడంలో కార్యకర్తలు క్రుషి చేయాలన్నారు. కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ ఎప్పుడూ మరిచిపోదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి మహేశ్వరం నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. త్వరలో అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేస్తామని, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరవేయడంలో కమిటీ సభ్యులకే ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలు తీసుకున్న నర్సింహ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్, ప్రీతం, కేఎల్లార్, దేప భాస్కర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, వత్తుల రఘుపతి, రాజునాయక్, ఇజ్రాయేలు, ప్రవీణ్, భాస్కర్ పాల్గొన్నారు.

రుద్ర సహిత చండీ యాగంలో మాజీ మంత్రులు



దాసర్లపల్లిలో రుద్ర సహిత శత చండీయాగంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, దయాకర్‌రావు

కందుకూరు,జనవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని దాసర్లపల్లిలో రేవల్లి జనార్ధనశర్మ వ్యవసాయ క్షేత్రంలో రుద్ర సహిత శత చండీయాగం సోమవారం రెండో రోజు అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు రాజుశర్మ ఆధ్వర్యంలో మంగళవారం వరకు 108 యజ్ఞగుండాల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వేలసంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, దయాకర్‌రావు, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌రెడి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు రాజుశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దైవ చింతనతో ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల సహకార సంఘం చైర్మన్ చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, రామకృష్ణారెడ్డి, బాలమణిఅశోక్, మాజీ ఎంపీటీసీ ఇందిరదేవేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఊరడమ్మ బోనాలు



అమ్మవారికి నైవేద్యం సమర్పించేందుకు బోనాలతో బయల్దేరిన మహిళలు

పెద్దేముల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని రుద్రారం, గాజీపూర్ గ్రామాల్లో సోమవారం గ్రామదేవత(ఊరడమ్మ)జాతర నిర్వహించారు. మహిళలు సాయంత్రం వేళ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించేందుకు బోనాలతో బయలుదేరారు. ప్రధానవీదుల గుండా ర్యాలీగా బయలు దేరగా బోనాల ముందు పోతురాజులు చేసిన సందడి అందరిని ఆకర్శించాయి. డప్పు చప్పుళ్ళ మధ్యన అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రదక్షిణలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఏర్పులమ్మ భవిష్యవాణి వినిపించారు.

బాడీ బిల్డింగ్‌లో సత్తా చాటిన పూజారి కొడుకు



అభిషేక్ స్వామిని సన్మానిస్తున్న డాక్టర్ సంపత్ కుమార్, సునీతా సంపత్

తాండూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పాత తాండూరు కోటేశ్వర ఆలయం పూజారి చంద్రశేఖర్ స్వామి కుమారుడు అభిషేక్‌స్వామి రాష్ట్రస్థాయిలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించి సత్తాచాటాడు. బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సునీతాసంపత్‌లు సోమవారం అభిషేక్‌ను సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో బాడీ బిల్డింగ్ పోటీలో 55 కేజీల విభాగంలో గోల్డ్‌మెడల్, మ్యాన్ ఫిజిక్ విభాగంలో కాస్య పతకం సాధించి తాండూరు పేరును అభిషేక్ నిలబెట్టాడు. అభిషేక్‌ను డాక్టర్ సంపత్ కుమార్ దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీవీజీ ఫౌండేషన్ సభ్యులు లింగదళి రవికుమార్, మహేష్ ఠాకూర్, సంజీవ్, కోట్ల రాజ్‌కుమార్, నాగు, తదితరులు ఉన్నారు. అదేవిధంగా బీసీ సంఘం ఆధ్వర్యంలో జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో అభిషేక్‌ను ఘనంగా సన్మానించారు.

జెడ్పీ హైస్కూల్‌ను గురుకులంలో విలీనం చేయాలి



వినతిపత్రాలు చూపుతున్న నాయకులు

ఘట్‌కేసర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల, బాలుర పాఠశాలల్ని గురుకుల పాఠశాల (ఎయిడెడ్) విలీనం చేసి హైస్కూల్‌తో పాటు కళాశాలను ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సువిశాల గురుకుల్ పాఠశాలలో జడ్పీ పాఠశాలలను విలీనం చేసి జడ్పీపాఠశాలల స్థలాన్ని బస్టాండ్ విస్తరణకు కేటాయించాలన్నారు. ఘట్‌కేసర్ పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నదని దీంతో ఘట్‌కేసర్ బస్టాండ్ ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. గురుకుల్‌లో జడ్పీ పాఠశాలలను విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలతోపాటు ఉత్తరాలు, పోస్టుకార్డులను పంపుతున్నట్లు తెలిపారు.

కోరిక తీర్చుకొని ఆపై హత్య

- డబ్బులు అడగడంతో ఘాతుకం
- వీడిన మహిళ మర్డర్ మిస్టరీ
- ఛేదించిన మేడ్చల్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన డీసీపీ



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

పేట్‌బషీరాబాద్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా మునిరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు కల్వర్టు కింద 24న జరిగిన మహిళ హత్యకేసును మేడ్చల్ పోలీసులు ఛేదించారు. ఈ మేరకు మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి సోమవారం వివరాలు వెల్లడించారు. ఆ మహిళ నిజామాబాద్ బోధన్‌కి చెందిన శివానందగా గుర్తించారు. ఆమెకు ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులతో గొడవపడి కుషాయిగూడలో కూలి పనులు చేసుకుంటుంది. మేడ్చల్ బస్‌స్టాండ్‌లో శివానంద ఉండగా నిందితుడు కరీంనగర్ జిల్లా కమలాపురానికి చెందిన షేక్ ఇమామ్(37) శామీర్‌పేట్‌లోని మజీద్‌పుర్‌లో నివాసం ఉంటూ కటింగ్‌స్టోన్ కంపెనీలో పనిచేస్తున్నాడు. మేడ్చల్ బస్టాండ్‌వద్ద నిలబడిన ఆ మహిళను చూసి కోరిక తీర్చుకొనేందుకు అడుగ్గా ఆమె కూడా అంగీకరించింది. ఇద్దరు కలసి బండిపై మునిరాబాద్ వద్ద కల్వర్ట్ వద్దకు వెళ్లారు. కోరిక తీర్చుకున్న తర్వాత మహిళకు రూ.500 ఇచ్చాడు. ఆమె మరికొంత డబ్బు అడుగ్గా ఇద్దరిమధ్య గొడవ జరిగింది. కోపోద్రిక్తుడైన ఇమామ్.. శివానంద మెడను గట్టిగా పట్టుకోవడంతో అపస్మారక స్థితికి వెళ్లింది. ఆపై బండరాయితో తలపై కొట్టి చంపి పెట్రోల్‌పోసి నిప్పంటించి పరారయ్యాడు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఆమె కుడిచేతిపై తెలుగులో ఆర్.శ్రీకాంత్, ఇంగ్లీష్‌లో రోహిత్, ఎడమచేతిపై నరేంద్ర అనే మూడు టాటూలు ఉన్నాయి. ఈ వార్త గుప్పుమనగా గుర్తుపట్టిన బంధువులు మేడ్చల్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసుకొన్న పోలీసులు కెమెరాల సహాయంతో మజీద్‌పూర్ వద్ద నిందితుని అరెస్ట్ చేసి ఫోన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ సీఐ సత్యనారాయణ, దుండిగల్ సీఐ సతీష్, జీనోమ్‌వ్యాలీ సీఐ వెంకటరెడ్డి, మేడ్చల్ ఎస్ఓటీ సీఐ శ్యాంసుందర్‌రెడ్డి, మేడ్చల్ డీఐ సుధీర్‌కృష్ణ, సీసీఎస్ బాలానగర్ సీఐ డీటీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయాలి



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ టౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రాజకీయ రంగంలో రాణించాలంటే పదవులతో ప్రమేయం లేకుండా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పాలకవర్గం సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. అనంతరం పాలకవర్గానికి వీడ్కోల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రజాసేవ చేయదలచిన వారికి రాజకీయ రంగం గొప్ప అవకాశానిస్తుందన్నారు. పదవులను ఆశించకుండా ప్రజాసేవ చేసేవారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. మేడ్చల్ మున్సిపల్ ఏర్పడ్డ అనంతరం ప్రజలతో ఎన్నుకోబడిన మొదటి పాలకవర్గం తన పదవీకాలం పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఐదేళ్ల పాలనలో మేడ్చల్ మున్సిపాలిటీ గణనీయంగా అభివృద్ధిని సాధించిందన్నారు. మేడ్చల్ అభివృద్ధికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. చైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఐదేళ్ల పాటు తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన పట్టణ ప్రజలకు, పాలక వర్గానికి, అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాలకవర్గాన్ని సమన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీ

మేడ్చల్ పట్టణంలో చేపడుతున్న 44 నంబర్ జాతీయ రహదారి అభివృద్ధి పనులను ఎంపీ ఈటల పరిశీలించారు. రోడ్డు నిర్మాణంతో స్థానికులు పడుతున్న ఇబ్బందుల గురించి స్థానిక బీజేపీ నేతలు ఈటల దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, పట్టణ బీజేపీ అధ్యక్షురాలు శైలజ తదితరులు పాల్గొన్నారు.

పదవులు లేకున్నా ప్రజల్లో ఉండేవారే నాయకులు

ఘట్‌కేసర్: పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉండే వారే నాయకులు అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని నారాయణ గార్డెన్‌లో సోమవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని అధ్యక్షతన మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యలు ఉన్నంతకాలం నాయకులు సమస్యల పరిష్కారానికి పనిచేయాల్సి ఉంటుందన్నారు. కరోనా సమయంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు ధైర్యాన్ని అందించి వారికి అండగా నిలిచిన విషయం మరువలేనిదన్నారు. తాను రాష్ట్రానికి ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశానని అప్పట్లో 5, 10కోట్లు అంటే లెక్కలేకుండా ఉండేదన్నారు. అభివృద్ధి పనులకు వందల కోట్లు వెచ్చించినప్పటికీ ప్రస్తుతం నిధులు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉన్నదన్నారు. ఘట్‌కేసర్ గతంలో సందడిగా ఉండేదని, నేడు డు వెలవెలబోతున్నది దానికి రైల్వే వంతెననా లేక మరే సమస్య అయినా ఘట్‌కేసర్‌కు పూర్వ వైభవంను తీసుకురావడానికి పాటుపడతామన్నారు. అనంతరం మాజీ మున్సిపాలిటీ పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, మేనేజర్ వెంకట్‌రెడ్డి, బీజేపీ నాయకుడు, విక్రం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహేష్, రాజేష్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లు, ఎల్ఆర్ఎస్‌పై దృష్టి పెట్టండి

కమిషనర్లకు సీడీఎంఏ శ్రీదేవి ఆదేశం

తాండూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): వందశాతం ఆస్తి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ టీకే శ్రీదేవి మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్‌లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఆస్తి పన్ను వసూళ్లు తక్కువగా ఉండటంతో కమిషనర్‌లను వేగం పెంచాలన్నారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లాలోని తాండూరు, కొడంగల్, పరిగి, వికారాబాద్ కమిషనర్‌లతో ఆమె విడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. తాండూరు ఆస్తి పన్ను వసూళ్లలో పూర్తిగా వెనుకబడి పోవడంపై ఆమె మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా కమిషనర్‌లు పని చేయాలని సూచించారు. శానిటేషన్ మెరుగుపర్చాలన్నారు.

యువత వ్యాపార రంగాలపై దృష్టి సారించాలి



రెస్టారెంట్‌ను ప్రారంభిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, వజ్రేష్‌యాదవ్

మూడుచింతలపల్లి, జనవరి 27(ఆంధ్రజ్యోతి) : యువత వ్యాపార రంగాలపై దృష్టిసారించి ఇతరులకు ఉపాధి కల్పించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. మేడ్చల్ జిల్లా, మూడుచింతలపల్లి, పోతారం చౌరస్తాలో ఓ రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నూతన ఆలోచనలతో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకుసాగాలన్నారు. ప్రజలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ హరివర్ధన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింహ్మలు యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

హలో మాదిగ.. చలో మహేశ్వరం

- నేడు మహేశ్వరానికి మంద కృష్ణ మాదిగ
- ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

మహేశ్వరం, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అంతిమ లక్ష్య సాధనలో భాగంగా నిర్వహించే హైదరాబాద్ సదస్సుకు వేల గొంతులు, లక్ష డప్పులతో చీమల దండులా కదం తొక్కాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ మండల బాధ్యులు బక్కని రవి, మండలాధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జరిగితేనే 59 ఉపకులాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమ విజయవంతానికి మహేశ్వరంలో నిర్వహించే సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఆయా ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. దేశమంతా ఎస్సీ వర్గీకరణ న్యాయమంటుంటే కొందరు మాల సామాజికవర్గానికి చెందిన స్వార్థపరులు వర్గీకరణను వ్యతిరేకిస్తూ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మహేశ్వరానికి మంద కృష్ణ హాజరవుతుండడంతో జిల్లాలోని మాదిగలంతా సంకకు డప్పు వేసుకొని దండోరా మోగిస్తూ తరలిరావాలన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పునిచ్చిందన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే సభకు చీమల దండులా మాదిగలు ఆట పాటలు, డప్పుల దరువులతో భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు రామ్‌చందర్, వత్తుల రఘుపతి, చంద్రయ్య, నందం, బక్కని రవి, గణేష్, నర్సింహ, మద్దిలేటి మాదిగ, ప్రశాంత్, ఆగమయ్య, జంగయ్య, స్వామి, ఉపేంద్ర, శంకరయ్య, మహేందర్, రమేష్, అర్జున్, స్వామి పాల్గొన్నారు.

యువ ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్తు

భారత ఎంఎస్ఎంఈ డీజీ గ్లోరీ స్వరూప



ఆవిష్కరణలను వీక్షిస్తున్న భారత ఎంఎస్ఎంఈ డీజీ గ్లోరీ స్వరూప

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): భారత్‌లో యువ ఇంజనీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఉందని భారత ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ గ్లోరీ స్వరూప అన్నారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన తేజస్ 2కె25 ప్రాజెక్ట్ ఎక్స్పో సదస్సును సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడానికి తేజస్ 2కె25 ప్రాజెక్ట్ ఎక్స్పో దోహదపడుతుందన్నారు. యువ ఇంజనీర్లు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. విద్యార్థులు కొత్త కొత్త విషయాలపై పరిశోధనలు చేయాలని సూచించారు. భారత ప్రభుత్వ 'ది ఇన్నోవేటివ్ స్కీమ్'ను ఉపయోగించుకొని 15 నుంచి 20 లక్షల వరకు ప్రభుత్వ గ్రాంటు పొందాలని విద్యార్థులకు సూచించారు. గతేడాది 160 ఆవిష్కరణలు ప్రదర్శించినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ మాజీ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంతాతౌటం, టెక్నిప్ ఎఫ్ఎంసీ కంట్రీ హెడ్ అర్జున్ కుమార్, అనురాగ్ యూనివర్సిటీ సీఈవో సూర్యదేవర నీలిమా, చాన్సలర్ యూబీ దేశాయ్, వైస్‌చాన్సలర్ డాక్టర్ అర్చన మంత్రి, డీన్ విజయ్‌కుమార్, బాలాజీ ఉట్ల, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గొల్ల, కురుమలు ఆర్థికంగా రాణించాలి



ఘట్‌కేసర్ రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): గొల్లకురుమలు ఆర్థికంగా రాణించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి సుధాకర్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం గొర్రెల, మేకల పెంపకందారుల జిల్లా సంఘం-2025 డైరీని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల కుమార్, కార్యదర్శి ఎక్కలదేవి కొమురయ్య, సభ్యులు భవన వెంకటేష్, బోదారి నర్సింహ, అశోక్, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా లలిత



తాండూరు రూరల్, జనవరి 27, (ఆంధ్రజ్యోతి): తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా లలిత బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఇక్కడ పనిచేసిన సందీప్‌కుమార్ సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ధరణి విభాగంలో పనిచేస్తున్న లలితను తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె డీటీగా బాధ్యతలు స్వీకరించారు.

నిధుల కోసం కొట్లాడుదాం



బీసీ శ్మశాన వాటికను పరిశీలిస్తున్న జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్

తాండూరు, జనవరి 27(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఉన్న బీసీ, ఎస్సీల శ్మశాన వాటికల అభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కదిలి రావాలని బీసీసంఘం నేతలు పిలుపునిచ్చారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో వెనకల, పాత తాండూరు బోనమ్మ గుడి వద్ద ఉన్న బీసీ శ్మశాన వాటికలు, సీతారాంపేట్‌లోని ఎస్సీ శ్మశాన వాటికలను బీసీ నాయకులు సోమవారం సందర్శించారు. ఈ శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్, ఎర్రం శ్రీధర్, రాము, అశోక్, గిరిజపూరం రమేష్, జుంటుపల్లి వెంకట్, దుబాయి వెంకట్, శ్రీనివాస్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ప్రశంస



డీఐజీ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్

వికారాబాద్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.విజయ్ భాస్కర్ నేతృత్వంలోని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది తమ ఉత్తమ పనితీరుతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారు. గణతంత్ర సంబురాల్లో భాగంగా రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీ కమల్ హాసన్‌రెడ్డి హైదరాబాద్‌లోని కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కె.శ్రీనివాస్, డిటీఎఫ్ ప్రేమ్‌కుమార్, ఎస్ఐలు సురేష్ రాథోడ్, నిజాం, విష్ణువర్ధన్‌రెడ్డి, కానిస్టేబుళ్ల హనుమంతులు ఉన్నారు.

అధ్యాపకులు వచ్చేస్తున్నారు!

(5వ పేజీ తరువాయి)

ఇద్దరు ఎంటీఎస్, నలుగురు లెక్చరర్లు పనిచేస్తున్నారు. ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు 5 మంజూరు కాగా, ఆ పోస్టులన్నీ ఖాళీగానే ఉన్నాయి. 5 లైబ్రేరియన్ పోస్టుల్లో నలుగురు విధులు నిర్వహిస్తున్నారు. పూర్తి స్థాయిలో అధ్యాపకుల నియామకం జరిగితే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల కంటే ఇంకా ఎక్కువ మంది చేరడానికి ఆసక్తి కనబరిచే అవకాశం ఉంది.

అన్ని పోస్టుల భర్తీకి అవకాశం

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అధ్యాపక (జూనియర్ లెక్చరర్) పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు ప్రారంభించడంతో త్వరలో జిల్లాకు 56 మంది కొత్త అధ్యాపకులు వచ్చే అవకాశం ఉంది. 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో బాటనీ సబ్జెక్టులో 5 పోస్టులు, కెమిస్ట్రీలో 3, కామర్స్‌లో 3, ఎకనామిక్స్‌లో 5, ఇంగ్లీషులో 3, హిందీలో 2, హిస్టరీలో ఒకటి, మ్యాథమెటిక్స్‌లో 5, ఫిజిక్స్‌లో 4, తెలుగులో ఒకటి, ఉర్దూ 4, జువాలజీలో 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అదే ఉర్దూ మీడియంలో బాటనీలో ఒకటి, కెమిస్ట్రీలో 2, సివిక్స్‌లో 2, కామర్స్‌లో 2, ఎకనామిక్స్‌లో 2, హిస్టరీలో 2, ఫిజిక్స్‌లో 2, జువాలజీలో 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవే కాకుండా లైబ్రేరియన్ ఒకటి, ఫిజికల్ డైరెక్టర్ 5 పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న ఈ పోస్టులన్నీ త్వరలో భర్తీ చేసే అవకాశం ఉంది.

పాఠశాలలకు 'వీటెక్' విరాళం



వీటెక్ స్వచ్ఛంద సంస్థ వారిని సన్మానించిన ఉపాధ్యాయులు

పూడూరు, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): కంకల్ జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలకు వీటెక్ స్వచ్ఛంద సంస్థ కంప్యూటర్లు, వాటర్ ప్యూరీఫయర్ అందజేశారు. వీటెక్ స్వచ్ఛంద సంస్థ వారు సోమవారం కంకల్ గ్రామంలోని పాఠశాలలకు చేరుకుని ఆరు కంప్యూటర్లు, ఒక వాటర్ ప్యూరిటీఫయర్, ఎల్‌ఈడీ స్క్రీన్స్‌ను అందజేశారు. సుమారు రూ.10లక్షల విలువైన వస్తువులను వారు పాఠశాలలకు అందజేశారు. అనంతరం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులు సంస్థ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు సీనియర్ డైరెక్టర్ సంతోష్, డైరెక్టర్ విభూతి, సంజీవయ్య, హెచ్‌ఎంలు పుష్ప, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెద్దేముల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ఆంగ్ల ఉపాధ్యాయులు ద్యావరి నరేందర్‌రెడ్డి రూ.10వేలు విరాళం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం



టీజీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో

దౌల్తాబాద్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తామని ఉపాధ్యాయ సంఘం(టీజీయూఎస్) నాయకులు అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎంఈవో వెంకటస్వామి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిమ్మనాయక్, ప్రధాన కార్యదర్శి రవినాయక్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు కాట్రావత్ రమేశ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి సభావత్ రవినాయక్, అంబ్రునాయక్, కల్యానాయక్, శంకర్‌నాయక్, రవినాయక్, సేవ్యనాయక్, పర్శురాం, వినోద్, సుశీల పాల్గొన్నారు.

యాలాల: మండలంలోని వివిధ పాఠశాలల్లో టీయూటీఎఫ్ పోస్టర్ క్యాలెండర్‌ను టీయూటీఎఫ్ ప్రతినిధులు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.సత్యనారాయణరెడ్డి, జిల్లా కార్యదర్శి బి.సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు శివప్ప, యాలాల మండల అధ్యక్షుడు వెంకటేష్ ప్రసాద్, ప్రధానకార్యదర్శి దీపక్ రాథోడ్, ఉపాధ్యక్షుడు సంజీవ్‌కుమార్, కార్యదర్శులు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల: మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం కాలమాని నూతన సంవత్సరం క్యాలండర్‌ను సోమవారం ఎంఈవో విజయరామారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్షుడు తిమ్మానాయక్, రవినాయక్, తిరుపతి, అంజనాయక్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



ఎంపీడీవోను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌడాపూర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీవో జయరాంనాయక్ ఉత్తమ సేవా పురస్కారాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట, చౌడాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాంచంద్రయ్య, ఎల్పాటి అశోక్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

వేరుశనగ రైతులు విలవిల

- దళారుల ఇష్టారాజ్యం
- క్వింటాలుపై రూ.1,500 తగ్గింపు
- ధరలేక లబోదిబోమంటున్న అన్నదాతలు



దుద్యాల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టించి చెమటోడ్చిన అన్నదాతలకు చివరికి పంటలకు పెట్టిన పెట్టుబడి లభించక అప్పుల పాలవుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధరను పక్కన పెడితే కనీసం మద్దతు ధర సైతం అమలు కాని పరిస్థితి నెలకొంది. కష్టపడకుండానే పంట కొనుగోలు వ్యాపారులు, దళారులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. రాత్రీ పగలు తేడా లేకుండా కాయకష్టం చేసి పండించిన వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. 20 రోజుల్లోనే వేరుశనగ ధర క్వింటాలుపై రూ.1,500 తగ్గడంతో రైతన్నలు దిగులు చెందుతున్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల, బొంరాస్‌పేట్, కొడంగల్, దౌల్తాబాద్ మండలాల్లో 4051 మంది రైతులు 6377 ఎకరాల్లో వేరుశనగ పంటను సాగు చేశారు. పంట కోతకు వచ్చిందంటే దళారులు రంగ ప్రవేశం చేసి తక్కువ ధరకు కొనుగోలు చేయడం ప్రారంభించారు. దీంతో పెట్టిన పెట్టుబడి చేతికి అందే పరిస్థితి లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు 70 నుంచి 80కేజీల వేరుశనగ విత్తనాలు అవసరం అవుతున్నాయన్నారు. ఎరువులు, పురుగు మందుల కొనుగోలుకు వేలాది రూపాయలు పెట్టాల్సిన పరిస్థితి తప్పడం లేదని వాపోతున్నారు. ఇలా ఎకరాకు 35 నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందంటున్నారు. పంట దిగుబడి తగ్గడంతో పాటు దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ప్రారంభంలో సంక్రాంతికి ముందు రూ.7వేల వరకు కొనుగోలు చేసిన దళారులు రోజుకో ధరతో కొనుగోలు చేయడంతో ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న సాగు ఖర్చులను దృష్టిలో ఉంచుకొని మద్దతు ధర కల్పిస్తే బాగుంటుందని రైతులు కోరుతున్నారు.

పెట్టుబడి మిగలడం లేదు



నాలుగు ఎకరాల్లో వేరుశనగ వేశాను. పంటకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదు. ఇప్పుడున్న ధరకు పంట అమ్ముకుంటే మాకు పెట్టుబడి కూడా మిగలదు.

\- సాయన్న గౌడ్, చిలుముల్‌మైలారం

క్వింటాల్‌కు రూ.9వేలు ఇవ్వాలి



మూడెకరాల్లో వేరుశనగ పంట వేశా. కూలీల రేటు, మందుల రేటు బాగా పెరగడంతో పంట పెట్టుబడి చాలా ఎక్కువ ఖర్చు చేశాను. పంట దిగుబడి కూడా తక్కువగా ఉంది. మార్కెట్‌లో సరైన ధర లేదు. ఈ ధరకు అమ్ముకుంటే కూలి గిట్టుబాటు కాదు. రూ.9 వేలు క్వింటాలుకు చెల్లిస్తే బాగుంటుంది.

\- జి.నర్సింహులు, చిలుముల్ మైలారం

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

బషీరాబాద్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూపీఎస్ కాకుండా ఓపీఎస్‌ను అమలు పర్చాలని కోరుతూ పీఆర్టీయూ బషీరాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో సంఘ నాయకులు తహసీల్దార్ వైవెంకటేష్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రవీందర్, శ్రీధర్‌రెడ్డి, ఈశ్వర్‌గౌడ్, సాజిదాబేగం, నాగరాజు, గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు, సంఘ నాయకులు

పెద్దేముల్: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పోలనవీన్‌కుమార్, బి.వెంకట్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో సోమవారం భోజన విరామ సమయంలో కార్యాలయసిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డెగోపాల్, గోవింద్, రవికాంత్‌రెడ్డి, శ్రీనివాస్, విజయానంద్, నర్సిరెడ్డి, గోపీకృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

ధారూరు: ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంఘం నాయకులు తహసీల్దార్ సాజిదా బేగంకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఏకీకృత పెన్షన్ పథకం వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగులకు ప్రయోజనం శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు నాయకులు మాణిక్యం, మల్లికార్జున్, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, గుణవంత్‌రెడ్డి, అంబికా, సుధాకర్, శ్రీలత పాల్గొన్నారు.

కులకచర్ల: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ మురళీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, కార్యదర్శులు రాఘవేందర్‌రెడ్డి, బస్వరాజు మాట్లాడారు. 2004 నుంచి అమలు అవుతున్న సీపీఎస్‌ను రద్దు చేసి కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న యూపీఎస్ కాకుండా ఓపీఎస్‌ను అమలు పర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పెంటయ్య, జైపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీశ్, తావురియానాయక్, వీరేశం, శ్రీశైలం, జిల్లా బాధ్యులు సుధీర్, అపర్ణ, శేఖర్, తిరుపతిరెడ్డి, మండల బాధ్యులు కృష్ణయ్య, ప్రకాశ్, సంతోష్ పాల్గొన్నారు.

దుద్యాల: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని దుద్యాల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి యూపీఎస్, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్ విధానాలు రెండు కూడా సమ్మతంగా లేవన్నారు. ఈ కార్యక్రమంలో టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు నరేందర్, వెంకటయ్య, రమేశ్ యాదవ్, సంపత్‌కుమార్, రవినాయక్, మల్లికార్జున్, అంజిలయ్య, రామేశ్వరి, ప్రశాంత్ పాల్గొన్నారు.

యాలాల: పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా శాఖ ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌కు బదులుగా ప్రవేశపెట్టిన యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ సోమవారం పీఆర్టీయూ యాలాల మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మొగులయ్య, మహేష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌చారి, షేక్‌అహ్మద్, గులాబ్‌సింగ్, రవీంద్రనాథ్, మండల కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, షఫీ, ఎల్లయ్య, శ్రీనివాస్, కృష్ణయ్య పాల్గొన్నారు.

పెద్ద చెరువుకు 'రియల్' గండం

(5వ పేజీ తరువాయి)

రేయిబవళ్లు కొనసాగుతోంది. మట్టి డంపింగ్ చేస్తున్న ప్రాంతం లోపలవైపు ఉన్నందున అటువైపు అధికారులు దృష్టి సారించ లేక పోతున్నారు. ప్రస్తుం పూడ్చి వేతలతో చెరువు కుచించుకు పోయి, వర్షాకాలంలో చెరువు నీరు గౌడవెల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ పొలాల్లో చేరే ప్రమాదం నెలకొంది. ఈ విషయంపై గౌడవెల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఎఫ్‌టీఎల్‌ను పూడ్చే ప్రయత్నం చేయడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 10 ఎకరాల స్థలంలో మట్టి పోసి చెరువును పూడ్చేసినట్టు పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో పొలాల్లోకి వర్షాకాలంలో నీరు చేరి పంటలు మునిగే ప్రమాదం లేకపోలేదు.

రియల్టర్లే కారణమా?

చెరువు తూంలు ఎత్తేయడం వెనుక రియల్టర్ల హస్తం ఉన్నట్టు కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా దొంగచాటుగా చెరువు తూములను ఎత్తేసి నీళ్లను ఖాళీ చేయడం వెనుక వాళ్ల హస్తం ఉన్నట్టు స్థానిక రైతులు బలంగా నమ్ముతున్నారు. చెరువులో నీటి మట్టం తగ్గిన వెంటనే ఎఫ్‌టీఎల్ స్థలంలో మట్టి డంపింగ్ చేసి పూడ్చే పనిలో పడ్డారని తెలుస్తోంది. చేపలవేట చేసే వారు నీరు ఖాళీ చేయడానికి ప్రత్నిస్తున్నారన్న తప్పుడు ప్రచారంచేస్తూ తమ పని కానిచ్చేస్తున్నారు.

చెరువు ఉనికికే ప్రమాదం

చెరువు పరిసరాల్లోని ఎఫ్‌టీఎల్ స్థలాల్లో నీరు రాకుండా మట్టి డంప్ చేస్తున్నారు. రాత్రికి రాత్రే పెద్ద మొత్తంలో మట్టిని పోసి చెరువు ఉనికినే ప్రమాదంలో పడేస్తున్నారు. సంబంధిత అధికారుల పట్టించుకోకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని పరిస్థితి నెలకొంది.

\-వినోద్‌గౌడ్, గౌడవెల్లి గ్రామస్థుడు

పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులే



మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు ఈశ్వర్

ఘట్‌కేసర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ దివ్యాంగుల కాలనీలో సోమవారం నిర్వహించిన సీపీఐ శతవార్షికోత్సవ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్లు, సీట్లతో ప్రామాణికం లేకుండా నిరంతరం ప్రజల కోసం ప ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కల్లూరి జయచంద్ర, ఖదీర్, అన్వర్‌పాషా, కిష్టయ్య, రాంచందర్, సరిత, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీని కలిసిన ప్రజా ప్రతినిధులు

ఘట్‌కేసర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ తాజా మాజీ పాలకవర్గ ప్రతినిధులు సోమవారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ఎంపీ, ఎమ్మెల్యే నివాసాలకు వెళ్లి ఐదేళ్ల పాలనలో నిత్యం సహాయ సహకారాన్ని అందిస్తూ ముందుకు నడిపించిన జ్ఞాపకాలను మరువలేమని వారికి వివరించారు. ఈ కార్యక్రమాల్లో మహేష్, రాజశేఖర్, హరిప్రసాదరావు, శేఖర్, జగన్ మోహన్ రెడ్డి, నర్సింహ, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, అక్రం అలీ, శంకర్ పాల్గొన్నారు.

మేడ్చల్ టౌన్: పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు సోమవారం స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మున్సిపల్ కార్యాలయంలో వీడ్కోలు సభను ముగించుకున్న అనంతరం బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు ఉమానాగరాజు, తుడుమ్ గణేష్, కోఆప్షన్ సభ్యులు నవీన్‌రెడ్డి, మహబూబ్ అలీలు, పార్టీ పట్టణ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్‌తో కలిసిన నగరంలోని బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి కలిశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, నడికొప్పు నాగరాజు, ఖమురొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు.

పోచారం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీనివాస్‌రెడ్డి



శ్రీనివాస్‌రెడ్డికి పూలకుండీని అందజేస్తున్న కమిషనర్

ఘట్‌కేసర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్‌గా నియమితులైన ఎస్.శ్రీనివాస్‌రెడ్డిని పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈసందర్భంగా ఆయనకు అధికారులు ఘనస్వాగతం పలికారు.

'రైతు భరోసా'కు దరఖాస్తు చేసుకోవాలి

బషీరాబాద్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): యాసంగి పెట్టుబడి కోసం కొత్తగా పట్టాపాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని బషీరాబాద్ వ్యవసాయాధికారిణి అనిత తెలిపారు. 2025 జనవరి 1 వరకు కొత్తగా పట్టాపాసుపుస్తకాలు కలిగిన రైతులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. బ్యాంక్ అకౌంట్ నెంబర్ మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



యాలాల: మాట్లాడుతున్న యాలాల ఎస్‌ఐ గిరి

యాలాల, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడపరాదని, యాలాల ఎస్‌ఐ గిరి హెచ్చరించారు. మండలంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 3వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రూరల్ సీఐ నగేష్ ఆధ్వర్యంలో కళాబృందంతో సోమవారం ఎస్‌ఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కొడంగల్: 33వ రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా కొడంగల్ ఎస్‌ఐ జీవి.సత్యనారాయణ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీసు సిబ్బందితో కలిసి సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మేడ్చల్ టౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మేడ్చల్ పట్టణంలో సోమవారం అంబేడ్కర్ చౌరస్తా వద్ద రోడ్డు దాటున్న గుర్తుతెలియని వ్యక్తిని లారీ ఢీకొంది. దీంతో అతడు తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయసు సుమారు 35 సంవత్సరాల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యవసాయ బావిలో పడి వ్యక్తి..

పరిగి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ బావిలో జారిపడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని నస్కల్ గ్రామానికి చెందిన రైతు ఉదాండ్ర సుభాన్(45) తన పొలం దగ్గర వేరుశనగ పంటను పందుల బెడద నుంచి రక్షించడానికి రాత్రి సమయంలో కాపలాకు వెళ్తుంటాడు. 25న శనివారం రాత్రి పొలానికి వెళతానని చెప్పి తిరిగిరాలేదు. బంధువుల దగ్గర ఆచూకీ కోసం వెతికినా లభించలేదు. సోమవారం గ్రామంలోని ఉదాండ్ర రాంచంద్రయ్య వ్యవసాయ బావి గడ్డపై రాజు అనే వ్యక్తికి చెప్పులు, బ్యాటరీలు కనిపించాయి. ఈవిషయంపై కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగా వచ్చి బావిలో పరిశీలిస్తే సుభాన్ మృతదేహం లభించింది. అయితే సుభాన్ పావురాల కోసం వెళ్ళి జారిపడి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడి భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సంతోష్ తెలిపారు.

పరిగిలో పట్టపగలే చోరీ

- 6 తులాల బంగారం అపహరణ



దుండగులు పగులగొట్టిన బీరువా

పరిగి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణంలో పట్టపగలే చోరీ జరిగింది. మునిసిపల్ పరిధిలోని శాంతినగర్‌కాలనికి చెందిన దోమ సత్తయ్య దంపతులు సోమవారం ఉదయం ఇంటికి తాళం వేసి బంధువుల దగ్గరకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంటి తాళం విరగ్గొటి ఉండడాన్ని గమనించిన పక్కంటివారు సత్తయ్యకు సమాచారం ఇచ్చారు. సత్తయ్య దంపతులు ఇంటికి వచ్చి చూడగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం విరగ్గొట్టి లోపలికి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బీరువా తాళం విరగ్గొట్టి అందులో ఉన్న ఆరు తులాల బంగారు అభరణాలను తీసుకెళ్లారు. పక్క బాక్స్‌లో నగదు ఉన్నప్పటికీ ముట్టలేదు. దొంగతనంపై సత్తయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిగి ఎస్‌ఐ సంతోష్ చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం



భాస్కర్(ఫైల్)

కీసర రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఓవ్యక్తి అదృశ్యమైన ఘటన సోమవారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య వివరాల ప్రకారం.. నాగారంలోని ఓల్డ్ విలేజ్‌లో ఉండే కుమ్మరి భాస్కర్ పెయింటింగ్ వర్క్‌చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. కాగా సెల్‌ఫోన్‌ను ఇంట్లోనే వదిలేసి ఉదయం ఇంటి నుంచి బయల్దేరి వెళ్లాడు. అనంతరం సాయంత్రం తాను కుషాయిగూడ కూరగాయల మార్కెట్ వద్ద ఉన్నానని, సరుకులు తీసుకువస్తున్నానని గుర్తుతెలియని ఫోన్ నంబర్ నుంచి ఇంటికి ఫోన్ చేసి చెప్పాడు. అప్పటి నుంచి బంధువుల వద్ద, మిత్రుల వద్ద, తెలిసినా వారి వద్ద వెతికినా భాస్కర్ ఆచూకీ లభించలేదు. దీంతో భయభ్రాంతులకు గురైన అతడి భార్య కుమ్మరి అర్చన కీసర పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కొడంగల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): తాండూరు మండలానికి చెందిన మొగిలి కిష్టప్ప ఇటీవలే కొడంగల్‌లో ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు ట్రెస్‌చేసి పట్టుకున్నారు. ఎస్‌ఐ జీవి.సత్యనారాయణ ఆధ్వర్యంలో బాధితుడు కిష్టప్పకు సోమవారం ఫోన్‌ను అప్పగించారు.

ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడికి సన్మానం



గుల్షన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ

కొడంగల్ రూరల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్‌ను హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా రహేమత్ బేగ్ సన్మానించారు. ఆయన కొడంగల్ మీదుగా హల్‌కట్ట షరీఫ్, గుల్బర్గకు వెళ్తున్న క్రమంలో కొడంగల్ పట్టణంలోని యాద్గీర్ రోడ్డులో ఎస్‌బీ.గుల్షన్‌ను పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి కార్పొరేటర్ జాఫర్, నాయకులు షేక్ రోమన్, ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ అబీద్, ఎండీ.దానిష్, షేక్ ఖలీద్, ఎండీ.నాసర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ పైప్‌లైన్ పనులు ప్రారంభం



వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ దీపిక

మేడ్చల్ టౌన్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులోని బ్రాడ్‌వే గేటెడ్ కమ్యూనిటీలో నూతన తాగునీటి పైప్‌లైన్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రిదీపిక నర్సింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేవరాజ్, నాయకులు నర్సింహారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

కొడంగల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన కీర్తిశేషులు పార్వతమ్మ దేశ్‌ముఖ్ కుటుంబ సభ్యులు సోమవారం స్థానిక మహాదేవ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివస్వాముల ఆధ్వర్యంలో శివలింగానికి పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం శివస్వాములకు ఆలయ ప్రాంగణంలో భిక్ష ఏర్పాటు చేశారు.